Business Standard · WEDNESDAY HYDERABAD 5 JANUARY 2011



# NSL POWER TO SET UP 1,320 MW PLANT IN ORISSA

*Signs MoU with state government for the ₹6,600 cr project*



BS REPORTER
Hyderabad, 4 January

NSL Power, part of the Hyderabad-based NSL Group, has signed a memorandum of understanding with the Orissa government for setting up a 1,320 (2X660)-Mw coal-based power plant.

The project, with an investment of around ₹6,600 crore, would come up near Boinda in Anugul district of the state.

The Orissa government will assist NSL in getting single window clearances and approvals. Besides, it would recommend allocation of captive coal blocks from the central government. The mega project will also sell power to distribution entities of other states.

Speaking to *Business Standard*, NSL Power vice president Shekar said the project would come up on 1,000-1,200 acre. The company was in the process of getting environmental clearances and would follow it up with financial closure towards the end of this calendar year. "We expect the financial closure to happen in December or March next year," he said.

Of the total project cost, 75 per cent would be debt and the remaining equity, which is likely from internal accruals.

NSL group chairman Mandava Prabhakar Rao said NSL Power would be implementing conventional thermal power projects with a total capacity of 2,640 Mw, including a 1,320 Mw thermal power project in Nagapattinam district of Tamil Nadu, at an investment of around ₹,7000 crore. The Tamil Nadu project is in an advanced stage of development, according to a release. The group is into agriculture, textiles and power among others

eenadu

# ఒరిస్సాలో ఎన్‌ఎస్‌ఎల్ విద్యుత్కేంద్రం

- 1320 మె.వా. సామర్థ్యం
- ఒరిస్సా ప్రభుత్వంతో ఒప్పందం



హైదరాబాద్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఎస్‌ఎల్ గ్రూపు కంపెనీ అయిన ఎన్‌ఎస్‌ఎల్ పవర్ ఒరిస్సాలో 1320 మెగావాట్ల బొగ్గు ఆధారిత విద్యుత్కేంద్రాన్ని నెలకొల్పనుంది. ఈ మేరకు ఒరిస్సా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎన్‌ఎస్‌ఎల్ గ్రూపు ఇక్కడ వెల్లడించింది. రూ.6,600 కోట్ల పెట్టుబడి అవసరమయ్యే ఈ కేంద్రాన్ని అనుగుల్ జిల్లాలోని బోయిండా సమీపంలో ఏర్పాటు చేయనున్నారు. దీనికి అవసరమైన బొగ్గు లింకేజీ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఒరిస్సా ప్రభుత్వం సిఫార్సు చేస్తుంది. ఈ ప్రాజెక్టుతో కలుపుకొని ఎన్‌ఎస్‌ఎల్ పవర్ చేతిలో 2640 మె.వా. సామర్థ్యం గల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాలు ఉన్నట్లు అవుతుంది. ఇప్పటికే తమిళ నాడు సమీపంలోని నాగపట్టణం జిల్లాలో సుమారు రూ.7,000 కోట్ల పెట్టుబడితో 1320 మె.వా. థర్మల్ ప్రాజెక్టును నెలకొల్పుతోంది. ఇది కాక పవన విద్యుత్తు, జల విద్యుత్తు రంగాల్లోనూ ఎన్‌ఎస్‌ఎల్ గ్రూపు నిమగ్నమై ఉంది. కర్ణాటక, తమిళ నాడులలో 100 మె.వా. పవన విద్యుత్తు, హిమాచల్ ప్రదేశ్‌లో 155 మె.వా. జల విద్యుత్తు, ఆంధ్ర ప్రదేశ్‌లో 12 మె.వా. బయోమాస్ యూనిట్లు ఈ గ్రూపునకు ఉన్నాయి.

Sakshi

# ఒరిస్సాలో ఎన్ఎస్ఎల్ విద్యుత్ ప్రాజెక్టు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎన్ఎస్ఎల్ గ్రూప్‌కు చెందిన ఎన్ఎస్ఎల్ పవర్ ఒరిస్సాలో 1,320 మెగావాట్ల బొగ్గు ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది. కంపెనీ ఈ మేరకు అక్కడి ప్రభుత్వంతో మంగళ వారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రాజెక్టు అంచనా వ్యయం ₹6,600 కోట్లు. అనుగుల్ జిల్లా బోయింద సమీపంలో దీనిని నెలకొల్పనున్నారు. ప్రాజెక్టుకు కావాల్సిన అన్ని రకాల అనుమతులను సింగిల్ విండో పద్ధతిన ఇచ్చేందుకు ఒరిస్సా ప్రభుత్వం ముందుకొచ్చింది. విద్యుత్ ఉత్పత్తికిగాను కోల్ బ్లాక్స్ కేటాయింపులు, కోల్ లింకేజీకి సంబంధించి కేంద్రానికి సిఫార్సు చేయనుంది. కాగా, ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఇతర రాష్ట్రాల విద్యుత్ సరఫరా సంస్థలకు విక్రయించనున్నారు.

AndhraJyothi

# ఒడిషా ప్రభుత్వంతో ఎన్ఎస్ఎల్ పవర్ ఎంఒయు

NSL GROUP

ఒడిషాలో 1320 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి సంబంధించి ఆ రాష్ట్ర ప్రభుత్వం ఎంఒయు కుదుర్చుకున్నట్టు హైదరాబాద్‌కు చెందిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ గ్రూప్ కంపెనీ ఎన్ఎస్ఎల్ పవర్ వెల్లడించింది. అనుగుల్ జిల్లాలో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టుకు మొత్తం 6600 కోట్ల రూపాయలు వ్యయం కాగదలని అంచనా. ఈ ప్రాజెక్టుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం తమకు అందిస్తుందని ఎన్ఎస్ఎల్ గ్రూప్ చైర్మన్ మండవ ప్రభాకర్ రావు తెలిపారు. తమ కంపెనీ ఇప్పటికే తమిళనాడులోని నాగపట్నంలో 7000 కోట్ల రూపాయల వ్యయంతో 1320 మెగావాట్ల ప్లాంటును నిర్మిస్తున్నదనీ, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఉందని ఆయన వివరించారు.